JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 18-12-2025
Medchal - Malkajgiri । Thursday 18-12-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 202 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 202 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call
jayabheripaper@gma

# తొలి విదేశీ నేతగా రికార్డ్



- ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగం
- నాకు ఇక్కడ స్వస్థలంలో ఉన్నట్టే అనిపిస్తోంది: మోదీ
- ఇథియోపియా పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగానికి మిన్నంటిన హర్షధ్వానాలు

**జయభేరి, న్యూఢిల్లీ:**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇథియోపియా పర్యటన ముగించుకుని, ఒమన్‌కు చేరుకున్నారు. డిసెంబర్ 18 ఒమన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోనున్నారు. ఇథియోపియా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగానికి హర్షధ్వానాలు మిన్నంటాయి. వ్యవస్థ గతంలోనే బందీగా ఉంటే ప్రపంచం ముందుకు సాగలేదని ప్రధాని మోదీ అన్నారు. ఇథియోపియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి అక్కడి ప్రజాప్రతినిధులు

...మిగతాది 2 లో




## పంచాయతీ ఎన్నికలతో
# గులాబీ జోష్


తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగింపు దశకు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది. బీఆర్ఎస్ పార్టీ కూడా మంచి పోటీ ఇచ్చింది. గ్రామాల్లో పట్టు కోల్పోలేదని రుజువైంది. బీజేపీ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. ఇప్పుడు ఇదే జోష్‌ను జెడ్పీటీసీ ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు తీసుకెళ్లేందుకు వ్యూహాలు రచించే పనిలో ఉన్నారు గులాబీ అధినేత.

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17:**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగింపు దశకు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది. బీఆర్ఎస్ పార్టీ కూడా మంచి పోటీ ఇచ్చింది. గ్రామాల్లో పట్టు కోల్పోలేదని రుజువైంది. బీజేపీ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. ఇప్పుడు ఇదే జోష్‌ను జెడ్పీటీసీ ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు తీసుకెళ్లేందుకు వ్యూహాలు రచించే పనిలో ఉన్నారు గులాబీ అధినేత. అందుకే పార్టీ ఎల్పీతోపాటు పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 21న తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం భేటీ జరగనుంది. ఇందులో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2023 ఎన్నికల్లో పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని గులాబీ దళం చాలా గట్టిగా ఆశలు పెట్టుకుంది. కానీ ప్రజలకు మాత్రం కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు ఒక్కసారిగా ఢీలాపడిపోయాయి. దీనికి తోడు అప్పటి నుంచి కేసీఆర్ ఒకట్రెండు పార్టీ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారు. ఇప్పటి వరకు

...మిగతాది 2 లో

# ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17 :**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పార్టీ ఫిరాయించిన ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో సంచలన నిర్ణయం ప్రకటించారు. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు నిరూపితమైన ఆధారాలు లేవని స్పీకర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో చేరారని అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్లను స్పీకర్ తిరస్కరించారు. 1. తెల్లం వెంకట్రావు, 2. అరికెపూడి గాంధీ, 3. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, 4. టి. ప్రకాశ్ గౌడ్, 5. గూడెం మహిపాల్ రెడ్డి. ఈ ఐదుగురిపై అనర్హతా పిటిషన్లను తిరస్కరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు 2024లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు ఈ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ స్పీకర్‌కు పిటిషన్లు దాఖలు చేశారు. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం, పార్టీ మారితే అనర్హత వేటు పడుతుంది. కానీ అధికారికంగా పార్టీ మారితే లేకపోతే పార్టీ విప్ ధిక్కరించాల్సి ఉంటుంది. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని మర్యాదపూర్వకంగా

...మిగతాది 2 లో





# జనం బాటలో కనిపించని జనం

**జయభేరి, కరీంనగర్, డిసెంబర్ 17:**

కల్వకుంట్ల కవిత.. తెలుగు రాష్ట్రాలకు పరిచయం అక్కరలేని పేరు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురుగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు తర్వాత దేశమంతటికీ సుపరిచితం అయ్యారు. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. పార్టీలో ఉంటూ సొంత పార్టీ నేతలపైనే అవినీతి ఆరోపణలు, విమర్శలు చేయడంతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయారు. ఇప్పుడు తెలంగాణ జాగృతి పేరుతో జనం బాట చేస్తున్నారు. కానీ ఇందులో జనం కనిపించడం లేదు. దీంతో కవిత మరో షర్మిల అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ తరుణంలో కవిత కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్‌కు వీడ్కోలు చెప్పిన కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2029 సార్వత్రిక

...మిగతాది 2 లో

## ఘనంగా ఏఎన్ఆర్ కళాశాల
# వజ్రోత్సవ వేడుకలు



- ఏఎన్ఆర్ పుట్టిన గడ్డ గుడివాడ రావడం నాకెంతో భావోద్వేగంగా ఉంది: హీరో నాగార్జున
- రెండో రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న హీరో నాగార్జున, హైకోర్టు జస్టిస్ దేవానంద్... ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా
- ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ కోసం... రూ.2 కోట్ల సొంత నిధులు ప్రకటించిన నాగార్జున
- రైతు బిడ్డ అయిన నాగేశ్వరరావుకు చదువంటే ఎంతో ఇష్టం...
- నాగార్జున ప్రకటించిన రెండు కోట్లు... విద్యార్థులకు ఉపయోగపడేలా సద్వినియోగం చేస్తాం
- కళాశాల అభివృద్ధికి లక్ష రూపాయలు అందించడమే కాక... ఆయన పేరును కూడా ఇచ్చిన గొప్ప వ్యక్తి ఏఎన్ఆర్: ఎమ్మెల్యే రాము

...మిగతాది 2 లో

# విడుదల అటు.. రోజా ఎటూ..?

**జయభేరి, తిరుపతి, డిసెంబర్ 17:**

ఏదైనా అధికారంలో ఉన్నప్పుడు ఏది చేసినా చెల్లుబాటు అవుతుంది. అధినేతకు ధిక్కారం ఉండదు. ఎదిరించేవారు అస్సలు ఉండరు. కానీ అది అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే. అధికారం కోల్పోయిన తరువాత విధేయత అనేది పక్కకు వెళ్ళిపోతుంది. రాజకీయం అంటే కేవలం అవసరం అన్నట్టు పరిస్థితి మారిపోతుంది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో అదే జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఒక్కో నేత ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అడుగులు వేసిన నేతలు సైతం జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఆ పరిస్థితిని చూస్తున్న అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం ఆశ్చర్యపోతున్నారు. గత కొద్దిరోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మహిళ నేతలు అసలు తాడేపల్లికి రావడం మానేశారట. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన చర్చ అయితే జరుగుతోంది. మాజీ మంత్రి ఆర్కె రోజా గురించి చెప్పనవసరం లేదు. సినిమాల ద్వారా ఆమె అందరికీ సుపరిచితురాలు. రాజకీయాల్లోకి వచ్చాక నిత్యం వార్తల్లో నిలిచేవారు. గట్టిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీలో ప్రవేశించారు. కానీ అక్కడ సరిగ్గా రాణించలేకపోయారు. రెండుసార్లు టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అయితే రాజశేఖర్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉండగా ఆయనను కలిశారు. అయితే కొద్ది కాలానికి రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో చనిపోయారు.

...మిగతాది 2 లో

# భారీగా తగ్గిన నిరుద్యోగరేటు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పంచాయతీ ఎన్నికలతో గులాబీ జోష్

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క భారీ రాజకీయ నిర్ణయాలు తీసుకోలేదు. అప్పుడప్పుడు నిరసనలకు పిలుపునిచ్చినా అవి అంతగా ప్రభావం చూపలేదు. కవిత తిరుగుబాటుతో పార్టీ మరింత పలుచనైంది. కేటీఆర్, హరీష్ ఇద్దరే పార్టీ కొందరు సీనియర్స్‌తో కలిసి వచ్చిన ఎన్నికలను ఎదుర్కొంటున్నారు. పంచాయితీ ఎన్నికలు మినహా ఏ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ తమ స్థాయిలో రాణించలేకపోయింది. బీఆర్ఎస్ పరిస్థితి చూసిన వారంతా బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని చూశారు. కానీ ఆ పార్టీ కూడా అంతర్గత కుమ్ములాటలతో రెండు అడుగులు ముందుగు ఆరు అడుగులు వెనక్కి వెళ్తోంది. దీంతో ప్రజల మనసు మారినట్టు కనిపిస్తోంది. అందుకే పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ తర్వాత స్థానం బీఆర్ఎస్‌కు కట్టబెట్టారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుస దెబ్బలతో చతికిలబడిన పార్టీకి ఈ ఫలితాలు కాస్త ఊరట ఇచ్చాయి. దీన్ని మరింత దూకుడుగా తీసుకెళ్లాలని పార్టీ అధినాయకత్వం వ్యూహాలు రచిస్తోంది.బీఆర్ఎస్ అంటే దూకుడు, పోరాట స్వభావం ఉన్న పార్టీ. అలాంటి పార్టీ ఇప్పుడు ఉన్న స్థితిని ఆ పార్టీ నాయకులు ఎవరూ జీర్ణించులేకపోతున్నారు. అందుకే దీన్ని మార్చాలని కేసీఆర్ యోచిస్తున్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 19 కీలక సమావేశం పెడుతున్నారు. ఇందులో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నమ్మకం ఉంచి గెలిపించారని దాన్ని ముందుకు కొనసాగించాలని సూచించనున్నారు. తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం జరగనుంది. ఇందులో భవిష్యత్‌లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలతోపాటు పోరాటాలపై కూడా ఫోకస్ చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించనున్నారు. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం చేసేలా పొరుగు రాష్ట్రాలు నీటిని తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే అంశంపై పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతోంది. నీటి విషయంలో జరుగుతున్న అన్యాయం సహా కాంగ్రెస్ హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన వాటిపై ఎక్కువ దృష్టి పెట్టనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని ఆ ఎన్నికలకు కూడా సిద్ధపడాలని దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ నేతలకు దిశానిర్దేశం చేయడమే కాకుండా తాను కూడా కొన్ని పోరాటాల్లో పాల్గొంటానని నేతలకు కేసీఆర్ చెప్పనున్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ ప్రభుత్వానికి టైం ఇచ్చామని ఇప్పుడు తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన టైం వచ్చిందని అందుకే తానే క్షేత్రస్థాయిలోకి దిగబోతున్నట్టు కేసీఆర్ చెప్పనున్నారని తెలుస్తోంది

## జనం బాటలో కనిపించని జనం

ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించి ఊహాగానాలకు బలం చేకూర్చింది. ఎక్స్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ కవిత' సెషన్‌లో పార్టీ పేరు, లక్ష్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ ఉద్యమాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. 'పార్టీ పేరు ప్రజలు సూచించినట్టుగానే పెడతాం' అని కవిత స్పష్టం చేసింది. మహిళలు, యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యం. స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ రక్షణలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని హామీ.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కవిత తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వైఫల్యంతో లక్షల మంది విద్యార్థులు చదవుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలు, ఫార్మాసిటీ భూముల్లో 'ఫ్యూచర్ సిటీ' డ్రామా, సింగరేణి నిర్లక్ష్యం, ఈస్ట్ జోన్ మౌలిక సదుపాయాల లోపాలను ప్రస్తావించారు. జాగృతి సభ్యత్వ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించింది.ఫార్మాసిటీ రైతులకు మద్దతుగా త్వరలోనే పోరాటం చేస్తానని హెచ్చరించింది. సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాడతామని స్పష్టం చేశారు. హైదరాబాద్ వెస్ట్‌కు ప్రాధాన్యత ఇచ్చి ఈస్ట్‌ను విస్మరించారని ఆరోపణ. ఈ విమర్శలు కాంగ్రెస్‌లో కొంపవైన ఆందోళన కలిగించాయి.నెటిజన్ల ప్రశ్నలకు సరదాగా అభిమాన హీరో ఎవరు అని అడిగారు. స్పందించిన కవిత మెగాస్టార్ చిరంజీవి అభిమాని అయినప్పటికీ, రామ్ చరణ్ వినయవంతుడు, సూపర్ డాన్సర్ అని ప్రశంసించింది. చిన్నతనంలో ఎర్రమంజిల్‌లో గడిపిన క్షణాలు అత్యంత ఆనందకరమైనవని గుర్తుచేసింది. కవిత ప్రకటన బీఆర్ఎస్‌లో కలవరం రేపింది. 2029 వరకు తెలంగాణ జాగృతి బలపడితే కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనుంది. మహిళా-యువత ఫోకస్‌తో కొత్త ఓటు బ్యాంక్ ఏర్పాటవుతుందని విశ్లేషకులు అంచనా.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత

సీఎంను కలిశామని చెబుతున్నారు. తము కాంగ్రెస్ పార్టీ కండువాను ధరించలేదని చెబుతున్నారు. మిగిలినవారు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్ ఉన్నారు. వీరిపై కూడా విచారణలు జరిగాయి. వీరిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్ ఇంకా స్పీకర్ కు నిర్ణయం చెప్పలేదు. మిగతా ముగ్గురి విచారణ పూర్తయింది. వారి పై నిర్ణయం కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. గతంలో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంతో స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జులై 2025లో సుప్రీంకోర్టు 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అక్టోబర్ 31, 2025 గడువు ముగిసినా నిర్ణయం తీసుకోకపోవడంతో 17న సుప్రీంకోర్టు "గ్రాస్ కంటెంప్ట్" అంటూ హెచ్చరించి, 4 వారాల్లో అంటే డిసెంబర్ 18లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ ఒత్తిడి కారణంగా స్పీకర్ విచారణలు వేగవంతం చేసి, ఐదుగురిపై తొలి దశ తీర్పు ఇచ్చారు. ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లుగా ఆధారాలు ఉన్నాయని బీఆర్ఎస్ లాయర్లు స్పీకర్ ఎదుట వాదించారు. కాంగ్రెస్ సమావేశాలకు హాజరై, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ప్రసంగాలు చేశారు. వీడియోలు, ఫోటోలు, ప్రకటనలు ఆధారాలుగా సమర్పించారు. ఇది స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం వదులుకున్నట్లని వారన్నారు. అయితే పార్టీలో అధికారికంగా చేరలేదు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీలు కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే. పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు లేవన్నారు. వీరి వాదనకే స్పీకర్ మొగ్గు చూపారు. అయితే స్పీకర్ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి న్యాయపోరాటం చేసే అవకాశం ఉంది. మగిలిన వారిపై నిర్ణయం ప్రకటించే వరకూ ఎదురు చూస్తారా.. లేదా వెంటనే వెళ్తారా అన్నది బీఆర్ఎస్ సహైకమాండ్ నిర్ణయం తీసుకోనుంది.

## తొలి విదేశీ నేతగా రికార్డ్

50 సార్లకు పైగా కరతాళధ్వనులు చేశారు. ప్రధాని ఇతర దేశాల పార్లమెంట్‌లో ప్రసంగించడం ఇది 18వ సారి. దశాబ్దాలుగా ఇథియోపియా అభివృద్ధి ప్రయాణంలో వేలాది మంది భారత టీచర్లు కీలక పాత్ర పోషించారని ప్రధాని అన్నారు. జాతి నిర్మాణంలో భాగస్వాములుగా నిలిచి ఇథియోపియన్ల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. రెండు దేశాల రాజ్యాంగంలో ప్రారంభ పదాలు ఒక్కటిగా ఉన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ఇథియోపియా అత్యున్నత పౌరపురస్కారాన్ని తనకు అందించడంపై ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియాను ప్రధాని మోదీ అందుకున్నారు. ఒక విదేశీ ప్రభుత్వాధినేతకు ఈ బిరుదు ఇథియోపియా అందించడం ఇదే మొదటిసారి. ఇక మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ చివరి దేశం ఒమన్‌కు వెళ్లారు. రాజధాని మస్కట్‌లో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఎయిర్‌పోర్టులో సైన్యం సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుల్తాన్‌తో భేటీ అయ్యారు. అక్కడి భారతీయులు ప్రధానికి సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. మస్కట్‌లో రేపు భారత్‌ఒమన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి.

## స్కూల్ ఐడి కార్డు ట్యాగ్ లో విద్యార్థి ఆత్మహత్య

జయభేరి, రంగారెడ్డి :

హైదరాబాద్‌లో దారుణం ఘటన చోటుచేసుకుంది. స్కూలు ఐడీ కార్డు ట్యాగ్‌తో ఉరివేసుకుని 9 ఏళ్ల బాలుడి ఆత్మహత్య చేసుకున్నాడు. చందానగర్ పరిధి రాజేంద్రనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వాచ్‌మెన్ శంకర్ కుమారుడు ప్రశాంత్(9) తన స్కూలు ఐడీ కార్డు ట్యాగ్‌తో బాత్ రూంలో ఉరేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. అయితే ఇది సూసైడా?.. ఎవరైనా చంపి ఆత్మహత్యగా క్రియేట్ చేశారా అనేది తేలాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారీగా తగ్గిన నిరుద్యోగరేటు




భారత దేశం యువ జనాభా ఎక్కువగా ఉన్న దేశం. మనకు యువతే బలం. పుష్కలమైన మానవ వనరులు ఉండడం మనకు బలం. అయితే దేశంలో సరిపడా ఉద్యోగాలు లేకపోవడం యువతకు శాపంగా మారుతోంది. దీంతో ప్రభుత్వాలు స్వయం ఉపాధివైపు మళ్లిస్తున్నాయి. మరోవైపు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుయి. మరోవైపు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం భారీగా ఉద్యోగాల భర్తీ చేపడుతోంది. ఈ నేపథ్యంలో దేశంలో నిరుద్యోగ రేటు క్రమంగా తగ్గుతోంది. 4.7 శాతంగా నమోదైంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్) తాజా డేటా ప్రకారం ఇది 8 నెలల కనిష్ఠ స్థాయికి తగ్గింది.అక్టోబర్‌లో 5.2 శాతం ఉన్న రేటు నుంచి గణనీయ తగ్గుదల సంభవించింది. గ్రామీణ మొత్తంలో 3.9 శాతానికి, పట్టణాల్లో 6.5 శాతానికి పడిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మార్పు ఎక్కువగా కనిపిస్తోంది, ఇది వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమల పునరుద్ధరణకు సంబంధించినది.అధికారుల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాలు పెరగడం ప్రధాన కారణం. మహిళల పని భాగస్వామ్యం గణనీయంగా పెరిగి, కుటుంబ ఆదాయాలను బలోపేతం చేస్తోంది. ప్రభుత్వ పథకాలు, స్థానిక వ్యాపారాల పునర్జననం ఈ మార్పుకు దోహదపడ్డాయి.

పట్టణాల్లో సేవా రంగం, రిటైల్ విస్తరణ కూడా ఉపయోగపడ్డాయి. 15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వ్యక్తుల సాధారణ స్థితి నిరుద్యోగిత రేటు 2017-18లో 6%గా ఉండగా, 2023-24కు అది 3.2%కి పడిపోయింది. ఈ మార్పు ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయనే సంకేతం మాత్రమే కాదు, ఉద్యోగ భద్రతపై ప్రజల నమ్మకం కూడా పెరుగుతోందని సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాలు పెరగడం కూడా నిరుద్యోగం తగ్గడానికి కారణమయ్యాయి.గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పద్ధతిని 2025 జనవరి నుండి మరింత ఆధునికీకరించింది. ప్రస్తుత వారపు స్థితి ఆధారంగా ప్రతి నెల నిరుద్యోగిత అంచనాలను విడుదల చేసే విధానాన్ని అమలు చేసింది. దీనివల్ల ఉద్యోగ మార్కెట్‌లో చోటుచేసుకునే చిన్నచిన్న మార్పులను కూడా ప్రభుత్వం సమయానికి గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది. కొత్త డేటా ప్రకారం.. 15 ఏళ్లకు పైబడిన జనాభాలో నిరుద్యోగం ఆగస్టు 2025లో 5.1%గా ఉండగా, సెప్టెంబర్ 2025లో కొద్దిగా పెరిగి 5.2%గా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు వరుసగా 4.3% మరియు 4.6%గా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో ఇది అధికంగా 6.7%, 6.8%గా ఉంది. పట్టణ ప్రాంతాల్లో పోటీ అధికం కావడం, నైపుణ్యాల మధ్య వ్యత్యాసాలు, వలస కారణాలు వంటి అంశాలు ఈ వ్యత్యాసానికి కారణమవుతున్నాయి. అయితే, కార్మిక మంత్రిత్వ శాఖ చెబుతున్నట్లు, నెలవారీ సంఖ్యలు తరచూ మారుతాయి కనుక వీటిని దీర్ఘకాలిక ధోరణిగా భావించడం తగదు.దేశంలోని ప్రధాన పారిశ్రామిక రాష్ట్రాల్లో ఒకటైన మహారాష్ట్రలో కూడా గత ఆరు సంవత్సరాల్లో నిరుద్యోగం గణనీయంగా తగ్గింది.

సాధారణ స్థితిలో నిరుద్యోగిత రేటు 2017-18లో 4.8% ఉండగా, 2023-24లో అది 3.3%కు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత 3.2% నుండి 2.1%కు పడిపోగా, పట్టణ ప్రాంతాల్లో 7.4% నుండి 5.2%కు తగ్గింది. ఇది రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడం, పరిశ్రమల విస్తరణ, మహిళల ఉపాధి పెంపు కార్యక్రమాలు వంటి అంశాలు కలిసి సాధించిన ఫలితం.ఉపాధి అవకాశాలను సృష్టించడం, నైపుణ్యాలను పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. అందుకే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలు సహా ప్రతి వర్గానికి ఉపాధి అందేలా అనేక పథకాలను అమలు చేస్తోంది. ముఖ్య పథకాలలో స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ పథకాల ద్వారా లక్షల మందికి స్వయం ఉపాధి, శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందుతోంది. IT, ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉద్యోగాలు పెరగడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఎలక్ట్రానిక్స్ మరియు మంత్రిత్వ శాఖ కార్యక్రమం ద్వారా AI, క్లౌడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికాల్లో నిపుణులను తయారు చేస్తోంది. మహిళలు IT రంగంలో ఎక్కువగా చేరేందుకు స్కాలర్‌షిప్‌లు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, కెరీర్‌ఓరియెంటెడ్ చొరవలు అమలు చేయబడుతున్నాయి.మహిళల ఉపాధిని మెరుగుపరచేందుకు మహిళా పారిశ్రామిక శిక్షణా సంస్థలు వృత్తి శిక్షణ ఇస్తుండగా, సరస్వతి స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది. నైపుణ్య మంత్రిత్వ శాఖ ప్రారంభించిన కార్యక్రమం మహిళలకు టెక్నాలజీ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు పెద్ద అవకాశాన్ని ఇస్తోంది. అదనంగా, మిషన్ శక్తి కింద అంగన్‌వాడీకమ్‌క్రీచ్ కేంద్రాలను విస్తరించి తల్లి పనిచేసే మహిళలకు పిల్లల సంరక్షణ సదుపాయం కల్పిస్తున్నారు.

16-18 ఏళ్ల బాలికలకు నవ్య పథకం ద్వారా నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు.ప్రధాన మంత్రి వీక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన ద్వారా రెండు సంవత్సరాల్లో 3.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా ELI పథకాన్ని అమలు చేశారు. దీని కోసం రూ. 99,446 కోట్ల భారీ ఆర్థిక వ్యయం. ఉద్యోగార్థులకు ఉద్యోగ సమాచారం, కౌన్సెలింగ్, నైపుణ్య కోర్సుల వివరాలను అందించేందుకు పోర్టల్ ఒకేచోటు వేదికగా పనిచేస్తోంది.25 ప్రత్యేక NCS కేంద్రాల ద్వారా ఉద్యోగార్థులకు ప్రీరిక్రూట్‌మెంట్ శిక్షణ, కౌన్సెలింగ్, కంప్యూటర్ నైపుణ్యాలు అందిస్తున్నారు. అదనంగా దక్ష పథకం ద్వారా ఎస్సీ, ఓబీసీలు, లు మరియు వ్యర్థాలను తీసే వారికి మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాల శిక్షణ అందిస్తున్నారు. సామాజిక భద్రతా కోడ్ 2020లో మహిళా ఉద్యోగుల కోసం 26 వారాల చెల్లింపు ప్రసూతి సెలవు, 50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో క్రెచ్ సౌకర్యం వంటి ముఖ్య నిబంధనలు ఉన్నాయి. అలాగే OSH కోడ్ ప్రకారం మహిళలు ఏ పనులకైనా నియమించబడొచ్చు. అయితే రాత్రిపూట పనిచేయాల్సి వచ్చినప్పుడు భద్రతా చర్యలు, ప్రయాణ సదుపాయాలు, వారి సమ్మతి తప్పనిసరి. కేంద్ర బడ్జెట్ 2024-25లో పరిశ్రమల దగ్గర మహిళా హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పలు రంగాల్లో పనిచేసే మహిళలకు క్రెచ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా వారి పనిజీవితం సంతులనం సులభం అవుతుంది.

## విడుదల అటు.. రోజా ఎటూ..?

దీంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లకుండా జగన్ స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో తన చిరకాల వాంఛ అయినా ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019లో రెండోసారి గెలిచి మంత్రి కూడా అయ్యారు. 2024 ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఇప్పుడు సొంత పార్టీ నేతలు నగిరి నియోజకవర్గంలో తనను ఇబ్బంది పెడుతున్నారని అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కానీ జగన్ పట్టించుకోకపోవడంతో ఇప్పుడు తాడేపల్లి కార్యాలయం వైపు కూడా రావడం మానేశారు. రాజకీయంగా అదృష్టం అంటే మాజీమంత్రి విడదల రజనీది ఎందుకంటే పోటీ చేసిన తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఎమ్మెల్యే అయిన తొలిసారి మంత్రి పదవి కూడా చేపట్టారు. దీనికి ముమ్మాటికీ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్వేచ్ఛ, అవకాశం కారణం. అప్పటి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అనుచరురాలుగా, ద్వితీయ శ్రేణి నాయకురాలిగా ఉండేవారు రజని. కానీ ఏకంగా జగన్మోహన్ రెడ్డి ఆమెను పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇచ్చారు. మంత్రి పదవి కూడా కల్పించారు. ఆమెపై వ్యతిరేకత ఉందన్న కోణంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పంపించి టికెట్ కేటాయించారు. అయినా సరే ఓటమి ఎదురయ్యింది. అయితే రేపల్లె వెళ్ళమని కోరగా ఆమె ససే మీరా అంటున్నారు. అయితే ఇప్పుడు అధినేత పై ఆగ్రహంతో తాడేపల్లి వైపు రావడం మానేశారు.అయితే ఒకటి మాత్రం నిజం మాజీ మంత్రులుగా ఉన్న ఈ మహిళా నేతలు ఇద్దరు వేరే పార్టీలో చేరుతామంటే చాన్స్ లేదు. రోజా కంటే రజనీ నయం. ఎందుకంటే రోజా మాదిరిగా అడ్డగోలుగా ఆమె మాట్లాడలేదు. అందుకే రజనీ విషయంలో సాఫ్ట్ కార్నర్ ఉంది. అది కూడా జనసేన నుంచి సానుకూలత వ్యక్తం అయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే అక్కడ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. రాజకీయంగా ఆయనతో రజనీకి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అందుకే త్వరలో ఆమె జనసేనలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. కానీ రోజా ఉంటే వైసిపి లోనే ఉండాలి.. లేకుంటే సినిమాల్లోకి వెళ్ళాలి. అది కూడా తమిళ సినిమా, బుల్లితెరలోనే ఆమెకు అవకాశాలు అని తెలుస్తోంది.

## ఇకపై రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్

- కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లు
- గ్రీవెన్సుల సత్వర పరిష్కారం పై దృష్టి
- ప్రజల్లో సంతృప్త స్థాయే ప్రభుత్వానికి ముఖ్యం
- 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




జయభేరి, అమరావతి, డిసెంబర్ 17:

ఆంధ్రప్రదేశ్‌లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో వివిధ అంశాలపై కలెక్టర్లకు సీఎం సూచనలు జారీ చేశారు. త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారంతో పాటు... జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత, సంతృప్తి పెరిగేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదే. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, పిల్లలు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుంది. ప్రభుత్వ పాలనకు జిల్లా కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటారు. దీన్ని గుర్తుపెట్టుకుని కలెక్టర్లు పని చేయాలి. పొలిటికల్ గవర్నెన్స్ అనేది కీలకం. కొన్ని అంశాల్లో ప్రజా ప్రతినిధుల సూచనలు అమలయ్యేలా చూడాలి. అలాగే వారి సేవలను కూడా వినియోగించుకోవాలి. వివిధ జిల్లాల్లో అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్ లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. చేసిన అభివృద్ధి పనుల్ని ప్రజలకు తెలియచేసేలా సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలను పటిష్టంగా అమలు చేసి 15 శాతం వృద్ధి రేటు సాధనలో భాగస్వాములు కావాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ఘనంగా ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు




జయభేరి, గుడివాడ డిసెంబర్ 17:

నాన్న ఏఎన్ఆర్ పుట్టిన గుడివాడ రావడం తనకు ఎంతో భావోద్వేగంగా ఉందని సినీ హీరో అక్కినేని నాగార్జున అన్నారు. ఏఎన్ఆర్ స్థాపించిన సంస్థలు తనకు ఎప్పుడు ప్రత్యేకమేనవేనని పేర్కొన్న నాగార్జున... ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ నిమిత్తం రూ.2కోట్ల రూపాయలను ప్రకటించారు. గుడివాడ ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజు వేడుకల్లో సినీ హీరో అక్కినేని నాగార్జున, హైకోర్టు జస్టిస్ బట్టు దేవానంద్, గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ముందుగా నాగార్జున సభా వేదిక మీదకు చేరుకోగానే అభిమానులు, విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనంతరం హీరో నాగార్జునకు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శాలువా, పుష్పగుచ్ఛం అందిస్తూ గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హీరో అక్కినేని నాగార్జున మాట్లాడుతూ..అక్కినేని నాగేశ్వరరావు, అన్నపూర్ణమ్మ పేర్ల మీద... కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ కోసం... కుటుంబం తరపున రూ.2కోట్లను అందిస్తున్నట్లు ప్రకటించారు.ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంతో పాటు గర్వంగా ఉందనీ నాగార్జున పేర్కొన్నారు. మనుషులు శాశ్వతం కాదనీ వారు చేసే పనులే శాశ్వతమని, తాను చదువుకోలేక పోయినా... వేలాదిమంది చదువు, వారి బంగారు భవిష్యత్తు కోసం నాగేశ్వరరావు కళాశాల స్థాపించారనీ, రైతు బిడ్డ అయిన నాగేశ్వర రావుకు... చదువు అంటే ఎంతో ఇష్టమన్నారు.

సినిమాకు రూ. 5వేలు వచ్చే 1951 సంవత్సరాల్లో.... లక్ష రూపాయలు కళాశాలకు విరాళంగా ఇచ్చారనీ, ఏఎన్ఆర్ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ,విదేశాల్లో, ఎంతో ఉన్నత స్థానాల్లో నిలవడం సంతోషకరమన్నారు.నా తరపున నా కుటుంబ సభ్యుల తరపున... ప్రతి ఏటా విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందిస్తామన్నారు. కళాశాలలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధికి... రేపు వేడుకల్లో పాల్గొనే మంత్రి లోకేష్ సహకరించేలా ఎమ్మెల్యే రాము కృషి చేయాలని నాగార్జున కోరారు. గుడివాడలో నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు.. చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు నాగార్జున చెప్పారు. నన్ను కింగ్, మన్మధుడు, మాస్ అని రకరకాల పేర్లతో పిలుస్తారని... నేను అక్కినేని నాగేశ్వరావు అబ్బాయి నాగార్జున అంటేనే ఇష్టమన్నారు.నాగార్జున మాట్లాడుతున్నంతసేపు అభిమానులు..విద్యార్థులు కేరింతలు కొట్టారు.

హైకోర్టు జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ... మహోన్నత ఆలోచనతో ఏర్పడిన ఏఎన్ఆర్ కలశాల ఎందరికో మంచి భవిష్యత్తు అందించడమే కాక, దేశానికి గొప్ప పౌరులను ఇచ్చిందన్నారు.ఈ కళాశాలలో చదివే నేను... హైకోర్టు జస్టిస్ స్థాయికి ఎదిగాననీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... నేడు నాగార్జున రావడంతో గుడివాడలో ఎప్పుడూ లేనంత సందడి నెలకొందన్నారు. నేను కళాశాల చదివే రోజుల్లో నాగార్జునకు ఫ్యాన్స్ క్రేజీ చెప్పలేనంత ఉందన్నారు. ప్రపంచం గర్వించ దగ్గ నటుడుగా ఎదిగిన అక్కినేని మన గుడివాడ వాసి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. గుడివాడ ప్రజలందరూ చదువుకోవాలని ఎంతో గొప్ప ఆశయంతో కళాశాల స్థాపించారనీ కొనియాడారు. చదువు అంటే ఎంతో ఇష్టపడే అక్కినేని... అనేక యూనివర్సిటీలకు చెప్పలేనన్నీ గుప్త దానాలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలను చూస్తుంటే, చదువు అంటే అక్కినేనికు ఎంత మమకారమో అర్థం అవుతుందన్నారు. కళాశాలకు డబ్బు మాత్రమే కాకుండా ఆయన పేరు కూడా అందించారన్నారు. అంతటి మహనీయుడు కుటుంబ సభ్యులతో కలిసి వేదికను పంచుకోవడం ఆనందదాయకం అన్నారు.

# తెలంగాణలో దిగ్విజయంగా క్రీడా కార్యక్రమాలు

- స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో హైదరాబాద్ నగరంలో, తెలంగాణలో వివిధ క్రీడా కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించగలుగుతున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి అన్నారు. బేగంపేట పబ్లిక్ స్కూల్ లో జరుగుతున్న 45వ సీనియర్ జాతీయ ఆర్చరీ పోటీల్లో రికర్వ్ విభాగానికి చెందిన పోటీలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుంచి




నిర్వహిస్తున్న అనేక క్రీడా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, హైదరాబాద్ నగరం స్పోర్ట్స్ హబ్ గా మారేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని ఆమె అన్నారు. క్రీడా శాఖ ఇస్తున్న ప్రోత్సాహక విధానాలతో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. 48 సంవత్సరాల తర్వాత హైదరాబాదు నగరంలో జాతీయ సీనియర్ ఆర్చరీ పోటీలు నిర్వహించడం సంతోషకరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కిషోర్ గోపీనాథ్, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి రాజు, ప్రధాన కార్యదర్శి అరవింద్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పుట్టా శంకరయ్య, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు చేతన్ కవ్లేకర్, డాక్టర్ ధుర్రం, ఈ సంజీవరెడ్డి, సిహెచ్ సత్యనారాయణలు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పరిపాలన అధికారి గుంజన్ అబ్రహం, విద్యార్థి మధ్యప్రదేశ్ ఆర్చరీ సంఘం ప్రధాన కార్యదర్శి డీకే విదర్భ కరీంనగర్ జిల్లా ఆర్చరీ సంఘం సెక్రటరీ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలలో మౌలిక వసతులు కల్పిస్తా..

- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**జయభేరి, శేరిలింగంపల్లి :**



డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరేకపూడి గాంధీతో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ, బస్తీలలో మౌలిక వసతులు కల్పిస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.
శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, అలాగే మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో శేరిలింగంపల్లి డివిజన్ లో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.
అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తాన్నామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్యరహిత, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ లక్ష్యం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజీఎం నరేందర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ రామ్ బాబు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు చాంద్ పాషా, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ సి.వి.భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు s.a చంద్రశేఖర్, ఆర్ కోదందరావ్, యోగి, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, సుబ్బు, సిద్దు, ఆర్ భాస్కర్, ఆర్ కమలాకర్, ఆర్ శ్రీనివాస్, కుమార్, యామిని, కుమార్, జమున రాయల్, అలీం, జిహెచ్ఎంసీ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్దే ప్రధాన లక్ష్యం

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**జయభేరి, శేరిలింగంపల్లి :**



శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలో డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ.. సుమారు రూ. 1 కోటి పైచిలుకు రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ.. ప్రజలతో మమేకమై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజీఎం నరేందర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ రామ్ బాబు, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు చాంద్ పాషా, హుస్సేన్, కుమార్, యోగి, ఎల్లయ్య, సునీల్, సుబ్బు, సిద్ధూ, శీను, నర్సింహా, కొండల్ రావు, మోహన్ మల్లేష్, జిహెచ్ఎంసీ సిబ్బంది మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవికి మరో 12 రోజుల పాటు కస్టడీ

- మూడు కేసుల్లో 4 రోజుల చొప్పున విచారణ చేయాలన్న కోర్టు
- ఈ నెల 18 నుంచి రవిని కస్టడీకి తీసుకోనున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- రవిని మరోసారి కస్టడీకి తీసుకుంటేనే నెట్ వర్క్ బయటపడుతుందన్న పోలీసులు

**జయభేరి, హైదరాబాద్ :**





పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు రవిని మరోసారి పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నాంపల్లి డిస్ట్రిక్ట్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మరో మూడు కేసుల్లో నాలుగు రోజుల చొప్పున 12 రోజుల పాటు కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ఎల్లుండి నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు అతనిని కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. మరో మూడు కేసుల్లో ఐబొమ్మ రవిని విచారించాలని సైబర్ క్రైమ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఒక్కో కేసులో నాలుగు రోజుల చొప్పున విచారించాలని కోర్టు ఆదేశించింది. నిన్న జరిగిన విచారణలో రవి తరఫు న్యాయవాది శ్రీనాథ్ కోర్టులో వాదనలు వినిపించారు.
రవిని కస్టడీ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు కస్టడీకి తీసుకున్నారని తెలిపారు. మరోవైపు, రవిని కస్టడీకి తీసుకుని విచారిస్తేనే పూర్తి నెట్ వర్క్ బయటపడుతుందని సైబర్ క్రైమ్ పోలీసుల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.



# పోలీస్ శాఖలో అవినీతి

- చలాన్లను మాఫీ చేసేందుకు పెద్ద ఎత్తున లంచాలు

**జయభేరి, జూబ్లీహిల్స్ :**

జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావుపై బదిలీ వేటు పడింది. డ్రంక్ అండ్ డ్రైవ్ చలాన్లు క్లియర్ చేసేందుకు లంచాలు తీసుకుంటున్నట్లుగా పలు ఆరోపణలు రావడంతో ఆగ్రహం చెందిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనర్ వెంటనే అతనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావుతో పాటు ఎస్సై అశోక్, హోంగార్డ్ కేశవులు, కోర్టు కానిస్టేబుల్స్ సుధాకర్లను కూడా బదిలీ చేస్తున్నట్లుగా ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరూ చలాన్లను మాఫీ చేసేందుకు పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నట్లుగా పలు ఫిర్యాదులు అందడంతో ఆగ్రహం చెందిన సీపీ వారిపై చర్యలు తీసుకున్నారు. పోలీస్ శాఖలో అవినీతిని ఏమాత్రం సహించబోమని సీపీ సజ్జనర్ స్పష్టం వ్యక్తం చేశారు. ఇటీవల కూడా అవినీతి ఆరోపణలతో ఇద్దరు ఏసీపీలు, నలుగురు ఇన్‌స్పెక్టర్ల పై కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. విధుల్లో నిర్లక్ష్యం లేదా అవినీతికి పాల్పడితే ఎంతటి అధికారులపైన అయినా కూడా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

# ఐపీఎల్‌కు సైదాపూర్ యువకుడు ఎంపిక



**జయభేరి, సైదాపూర్ :**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లికి చెందిన పేరాల అమన్‌రావు మంగళవారం అబుదాబిలో జరిగిన ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.30 లక్షలకు ఎంపికయ్యాడు. టాప్ ఆర్డర్ అటాకింగ్ బ్యాట్స్‌మెన్ అయిన అమన్‌రావు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, అండర్19, అండర్23లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. వేలంలో పాల్గొనేందుకు పాస్‌పోర్టు లేకపోవడంతో బండి సంజయ్ తక్షణమే స్పందించి పాస్‌పోర్టు జారీ చేయించారని సునీల్ రావు తెలిపారు.

# కోతులను పట్టిస్తున్న కొత్త సర్పంచ్

**జయభేరి, సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో నూతన సర్పంచ్ చింతపల్లి విజయమ్మ తన నిజాయితీని చాటుకున్నారు. ఎన్నికల ప్రచారంలో నన్ను గెలిపిస్తే కోతుల సమస్యను తీరుస్తాను అని ఆమె హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఆమెను గెలిపించగా.. అన్నట్టుగానే గెలిచిన మరుసటి రోజే సొంత ఖర్చులతో రంగంలోకి దిగారు. కోతులను పట్టే నిపుణులను పిలిపించి.. గ్రామంలోని 100కు పైగా కోతులను బంధించి అడవిలో వదిలిపెట్టారు. ఇచ్చిన మాటను వెంటనే నెరవేర్చిన సర్పంచ్‌పై గ్రామస్తులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



# ఉప్పల్ సూర్యనగర్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణం

- అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 42 లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను డిఈ వెన్నెల్లా గౌడ్ గారు ఏఈ రాజ్ కుమార్ మరియు HMWS అధికారి సత్యనారాయణ, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే సూర్యనగర్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ప్రసాద్, వి వెంకటేశ్వర్లు, కృష్ణరెడ్డి, రాజేశ్వరి, ఉషన్న, మేకల రామ్ రెడ్డి, షమీర్పేట్ హనుమంత్ రెడ్డి, రామలక్ష్మి, తుమ్మల దేవి రెడ్డి రత్నం, శంకర్, శాస్త్రి, షమీర్పేట్ రాకేష్ రెడ్డి, దీక్షిత్, సంజీవ్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, బీమ్ సేన్, కంచమిది శ్రీనివాస్, లింగ రెడ్డి, బొడిగే మల్లేష్, వెంకటేష్ డిసి ఎం పాల్గొన్నారు.

# యువత బీఆర్ఎస్ లోకి రావాలి

- బీజేపి నుండి బీఆర్ఎస్ లోకి చేరిన కార్తిక్, వారి అనుచరులకు అభినందనలు
- కొత్తగా పార్టీలో చేరిన నాయకులను కలుపుకొని పోవాలి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి




**జయభేరి, కొండాపూర్ :**

కొండాపూర్ డివిజన్ లో అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, సంగారెడ్డి రెడ్డితో కలిసి హాజరైన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ.. కొండాపూర్ డివిజన్ BJYM వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, వారి అనుచరులతో సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారిని అభినందిస్తూ.. బీఆర్ఎస్ పార్టీలో చేరటానికి యువత ముందుకు వస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారు అని రాబోయే కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో చారి, రాము, అన్వర్, శివ, నాగ్ రాజ్, బల్ రాజ్, సాయి, బాబు, శ్రీను, చిన్న, పవన్, అనంత రెడ్డి, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన



**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సూరారం కాలనీ బస్‌స్టాప్ పరిధిలోని మహాత్మా గాంధీ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి గారు మాట్లాడుతూ.. "గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ పేరు మీద ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని పేరుమార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనం. పేరు మార్చడమే కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలు 100 నుంచి 200కి పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి" అని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగి రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, హరి కిరణ్, కరణ్, గఫ్ఫార్, రాంచందర్, రాజు హరి, నరేందర్, యూసఫ్, హేమ తులసి, శైలజ, రేఖ, ప్రసన్న, అర్చన, రమ్య, సంతోషి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బయ్యని శివ, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఎండి జాకీర్, నరేందర్ రెడ్డి, నర్సింహా, చందు, బుచ్చి రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రా చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- HMDA కమీషనర్ ని జిహెచ్ఎంసి సర్కిల్ బోడుప్పల్ మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు.

జయభేరి, మేడిపల్లి :

HMDA కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఐఏఎస్ ని మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు భూక్య సుమన్, బొమ్మక్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసి బోడుప్పల్ ప్రధాన రోడ్లు, పార్క్ లు, చెరువులు, పలు అభివృద్ధికి దాదాపు రూ.50 కోట్ల నిధులతో పనులు ప్రారంభించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, మిగులు రా చెరువు అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

## మల్లాపూర్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జయభేరి, మల్లాపూర్ :

మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్ లో సుమారు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు బాబానగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీలో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఏఈ శ్రవంతి, స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, నెమలి రవి, రాపోలు సతీష్, కుంటి కృష్ణ, జలగం శ్రీనివాస్, నాగరం బాబు, పీరు నాయక్, ఉస్మాన్, కర్రె శంకర్, మసూద్, అహ్మద్, మెంద రఘు, శంకర్ రెడ్డి, హనుమండ్ల విజయ్, సనాల రవి, వెంకట్, భాస్కర్, రమేష్ నాయక్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో సదుపాయాల కొరత

- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రెటరీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రెటరీని కలిసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరత, ఉపాధ్యాయుల కొరత, కొన్ని పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకమును కొనసాగించుటకు వంట గదుల కొరత, కొన్ని పాఠశాలలో మరుగుదొడ్డుల కొరత, MPPS వెస్లీ నాచారం పాఠశాలకు నూతన భవన నిర్మాణం వంటి వాటిని మంజూరు చేయుట కొరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందుగా ఈ సమస్యలను వివరించి వారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ బి అజిత్ రెడ్డిని కలిసి ఉప్పల్ నియోజకవర్గంలోని పాఠశాలలలో సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల కొరతను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, BRS పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఘన విజయం

- సక్కృతండా సర్పంచ్ గామోహన్ లాల్



జయభేరి, దేవరకొండ :

మండలం సక్రు తండా BRS బలపరిచిన అభ్యర్థి రామావత్ మోహన్ లాల్ సర్పంచ్ గా విజయఢంకా మోగించారు. తన సమీప అభ్యర్థి రామావత్ సిత్యా పై 03 ఓట్లతో విజయం సొంతం చేసుకున్నారు తన గెలుపునకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసినారు. అండగా నిలిచిన వార్డు సభ్యులు ఓటర్లకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, లచ్చిరాం, సక్రు, తిరుపతి, చరణ్ ,శభాష్, కిషోర్, లోకిలాల్ ,సుఖేందర్, నీలా గోపి నరేష్ కుటుంబ సభ్యులు సన్మానించారు. రమావత్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. నన్ను సర్పంచ్గా గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు తీరుస్తానని తెలియజేసినారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

జయభేరి, శేరిలింగంపల్లి :



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని బుధవారం సి ఆర్ ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంక్షేమ కేంద్రం ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు, సి ఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి. చెన్నకేశవ రావు మాట్లాడుతూ.. "పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమికీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక శ్రమతో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన జడ్జీగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు వి. లలిత, వంక లక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారు?

- తక్షణమే బిల్లులు ఉపసంహరించుకోవాలి
- ఉపాధి హామీ చట్టం పేరు మార్చి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోంది
- ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు తొలగింపును తీవ్రంగా ఖండించిన :- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ

జయభేరి, మేడ్చల్ :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో సైతం మరింత విస్తరిస్తామని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలియజేస్తూ.. ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తీవ్రంగా ఖండించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. ఇప్పటికే ఉపాధి హామీకి కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారు. గాంధీ పేరు మార్చి మహాత్మా గాంధీని అవమాన పరుస్తున్నారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ఉపాధి కల్పించింది.కేంద్ర ప్రభుత్వం పేదల పొట్టలు గొట్టే ప్రయత్నం చేస్తుంది, పథకం పేరులో నుంచి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గం, ఇది గ్రామీణ పేదల సంక్షేమాన్ని దెబ్బతీసే తిరోగమన చర్య అని అభివర్ణించారు.ముఖ్యంగా పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం పేరు మార్పు కాదని.. గాంధీజీ స్ఫూర్తితో వచ్చిన ఈ పథకం తాత్విక పునాదులపై చేసిన దాడి అని ఆరోపించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం,సమాజంలోని చివరి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆశయాలకు ఈ చట్టం ప్రతీక అని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ గుర్తుచేశారు.

## ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జయభేరి, మహేశ్వరం:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లోని ఓటింగ్ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. చిన్నారులతో వచ్చిన మహిళలను ముందుగా ఓటు వేసేందుకు అనుమతించాలని పోలీసులకు సూచించారు. ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 174 గ్రామ సర్పంచ్ లకు ఎన్నికలు కాగ అందులో 10 ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ప్రస్తుతం 163 సర్పంచులకు 1449 వార్డు సభ్యులకు ఓటింగ్ ప్రక్రియ నడుస్తునట్టు తెలిపారు. ఒంటిగంట వరకు ఒటింగ్ ప్రక్రియ ఉంటుంది. ఒంటిగంట లోపు క్యూలైన్ లో ఉన్న వారికి ఓటింగ్ వేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రెండు గంటలకు ఒట్ల లెక్కింపు ప్రారంభం. ముందుగా వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు తర్వాత సర్పంచ్ ఒట్ల లెక్కింపు అని తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం జీవజలం నేలపాలు

- పార్సి గుట్ట చౌరస్తా నుంచి సికింద్రాబాద్ వెళ్లే దారిలో బాయ్స్ హాస్టల్ ముందు వృధాగా పోతున్న మంచినీరు...
- మున్సిపల్ అధికారులకు కండ్లు కనిపించడం లేదా..!?
- అసలు లైన్మెన్ ఉన్నాడా లేదా..!?
- చిన్న రబ్బర్ వాల్ పోతే పట్టించుకోలేని ఈ అధికారులు ఉంటే ఎంత లేకుంటే ఎంత!?





జయభేరి, సికింద్రాబాద్ :

మున్సిపల్ అధికారులు ఎక్కడ చూసినా అవినీతికి నిదర్శనంగా నిలుస్తున్నారని ఆరోపణలు గుప్పుగా భాగ్యనగరంలో వినిపిస్తున్న, అది నిజమే అన్నట్టుగా అధికారుల నిర్లక్ష్యం వృధాగా పోతున్న మంచినీరు ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. ఇక అసలు విషయాల్లో కొస్తే ముషీరాబాద్ లో గల పార్సి గుట్ట చౌరస్తా నుంచి సికింద్రాబాద్ వెళ్లే దారిలో బాకారం చివరస్త బాయ్స్ హాస్టల్ ముందర వృధాగా పోతున్న మంచినీటి దృశ్యాన్ని మీరు కళ్లారా చూడవచ్చు. ప్రతినిత్యం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం దాకా రద్దీగా ఉండే ఈ దారిలో ఉదయం బడికి వెళ్లే పిల్లలు ఒకవైపు ఆర్టీసీ బస్సు ఇంకోవైపు అనేక రకాల టూ వీలర్ త్రీ వీలర్ వాహనాల రాకపోకలు, అన్నిటికంటే మించి పాదాచారులు నడవాలంటేనే నరకయాతనంగా మారిపోతున్న ఈ దారిలో అసలు ముషీరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఉన్నాడా లేదా అధికారులు పనిచేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఒక్కసారి అధికారులకు గుర్తు చేయాలి. ఈ మంచి నీరు ఎందుకు వృధా అవుతుందని ఆరా తీస్తే పుట్బాల్లో ఒక రబ్బరు లేకపోవడం వల్ల ఇలా కారుతుంది అంటూ పాదాచారాలు చెబుతున్నారు. కనీసం ఒక రబ్బర్ వాషర్ కొనడానికి కూడా మునిసిపల్ అధికారుల దగ్గర డబ్బు లేదా అనే సందేహం కచ్చితంగా కలుగుతుంది. దీనికి సమాధానం మున్సిపల్ అధికారులే చెప్పాలి. మంచినీటి బిల్లులు కొండెక్కిపోయి ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికారులు ఇంత నిర్లజ్జగా నిస్సిగ్గుగా మంచినీరు వృధా అయిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంటే ఈ అధికారులకు ఎంత జరిమానా విధించాలని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం చూడకుంటే కచ్చితంగా వెంటనే అధికారులను సస్పెండ్ చేయాలని ముషీరాబాద్ మునిసిపల్ అధికారులకు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ధనుర్మాసోత్సవాలు

- అంబులెన్స్ ప్రారంభించిన ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ మూర్తి





జయభేరి, యాదగిరిగుట్ట:

తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం యాదగిరి కొండపైన ఉన్న ముఖ మండపం ఉత్తర భాగంలోని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచింపజేసి తిరుప్పా కార్యక్రమాన్ని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని శ్రీగోదాదేవికి విశేష తిరువారాధన, తిరుప్పావై సేవాకాలము, శాత్తుమొరైని నిర్వహించారు. మహిళలు,భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

**యాదగిరీశుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మినరసింహ స్వామి వారికి నేత్రపర్వంగా నిత్యపూజలు కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా బుధవారం రూ.17,00,800 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.84,250, బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,06,800, వీఐపీ దర్శనం ద్వారా రూ.1,65,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.2,50,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.47,200, ప్రసాద విక్రయం ద్వారా రూ.1,21,096, కల్యాణకట్ట ద్వారా రూ.33,500తో పాటు వివిధ శాఖలు, పాతగుట్ట ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**అంబులెన్స్ ప్రారంభం..**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం కొండపైన అంబులెన్స్ సేవలను ఆలయ అధికారులు ప్రారంభించారు. 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా మెడికోవర్ ఆస్పత్రి సౌజన్యంతో అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా యాదగిరిగుట్ట దేవస్థానంలో పెట్రోలింగ్ వాహనాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. 24 గంటలు భక్తుల భద్రత కోసం కొండపైన,కొండ కింద, గోశాల,పాతగుట్టతో పాటు తదితర ప్రాంతాల్లో గస్తీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, ఆలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హస్తం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు
- బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్



**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 17 :**

హస్తం పార్టీతోనే అన్ని గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం సాధ్య పడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం ఎలికట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీశైలం తదితరులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏలికట్ట కాంగ్రెస్ నాయకులు బుద్దా నర్సింహ, గున్న శర్వలింగం, రాజు హాజరు కాగా వార్డ్ మెంబర్స్ పిట్టెల కమలమ్మ బోనయ్య, గోనెల రాము, గుల్లే ప్రమీల, భవాని మాత టెంపుల్ మాజీ చైర్మన్ గుల్లే కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ; కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రజల పక్షాన ఉన్న ప్రజా పాలన గా కాంగ్రెస్ పార్టీని అందరూ గుర్తించి కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభివృద్ధి అంటే అస్తమని అందరి చూపు హస్తం పార్టీ వైపు ఉందని అన్నారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు సమానత్వంతో అమలు చేస్తున్న ఏకైక పార్టీ హస్తం పార్టీని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఎత్తుగడలు వేస్తూనే ఉంటుందని అన్నారు. పార్టీలో చేరిన టిఆర్ఎస్, బిజెపి నాయకులకు ఆయన స్వాగతం పలుకుతూ వారికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీకి వెళ్లిన కొంతమంది రాజకీయంతో కాంగ్రెస్ పార్టీ ఎత్తుకు పైయత్తు వేసి నాయకులను కాంగ్రెస్ పార్టీలో కలుపుకుని మరోసారి రాజకీయ అధిపత్యాన్ని చాటుకోవడంతో ఎమ్మెల్యే శంకర్ స్థానిక కాంగ్రెస్ నాయకులపై ప్రశంసలు కురిపించారు. రాజకీయ స్వార్థం కోసం వెళ్ళిపోయేవారిని పట్టించుకోవద్దని ఎవరైతే మనతో కలిసి వస్తారో వారికి నిజాయితీగా పార్టీ అందరం ఎక్కిస్తుందని అన్నారు. భవాని మాత ఆలయ మాజీ కమిటీ చైర్మన్ గుల్ల కృష్ణయ్య అదే విధంగా పిట్టల కమలమ్మ బోనయ్య సొంత గూటికి చేరుకోవడం బిజెపి నుండి గోనెల రాము పార్టీలోకి రావడం హర్షించదగ్గ పరిణామం అని మాజీ ఎంపిటిసి శ్రీశైలంను ఎమ్మెల్యే అభినందించారు. హస్తం పార్టీ అందరి సంక్షేమం కోసం ఆలోచించి అభివృద్ధి కోసం ముందడుగులు వేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇంటింటికి అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ చార్యులకు ఘనంగా సన్మానం

- ఆలయ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 17:**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన పెన్షనర్ల సంఘం బుధవారం పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రతినెల 21వ తేదీన సంఘం సమావేశం అవుతుంది, కాగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ కమిటీ వారు 17వ తేదీని పెన్షనర్స్ డే గా పాటించడంతో..దాదాపు 210 మంది సభ్యులు గల సంఘం కార్యవర్గం వారం రోజుల క్రితం సమావేశమై తీసుకున్న నిర్ణయం ప్రకారం బుధవారం ప్రత్యేకంగా పెన్షనర్స్ డే ను జరుపుకుంది. యాదగిరిగుట్ట ఆలయంలో వివిధ హోదాల్లో పనిచేసి... అసిస్టెంట్ కమిషనర్ పదవి విరమణ చెందిన కుంతీపురం శేషాచారి (85), అదే విధంగా యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్రధానార్చకులుగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన శ్రీ లక్ష్మీనరసింహచార్యులును ఘనంగా సన్మానించారు. వారి సేవల ను కొనియాడారు. ఈ సంఘం వ్యవస్థాపక పూర్వ అధ్యక్షుడు శేషచారి కూడా వ్యహరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సంఘం అధ్యక్షులు ఊడెపు నరసింహారావు, కార్యనిర్వాక అధ్యక్షులు కే. బాల్ నర్సయ్య, ఉపాధ్యక్షులు హనుమంత్ రావు, రంగాచారి, అంజనేయులు, మేడిశివకుమార్, చలమాచార్యులు నరేందర్, గోపాల్, కొక్కొండ యాదగిరి, బలరాం సింగ్, గుంటి యాదగిరి, మల్లారెడ్డి, సత్తయ్య, స్వామి, అంజయ్య, సత్యనారాయణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హస్తం పార్టీలోకి వలసల పర్వం

- కాంగ్రెస్ గూటికి లక్ష్మీదేవి పల్లి సర్పంచ్, వార్డు సభ్యులు
- గ్రామాభివృద్ధి కోసమేనని వెల్లడి
- సర్పంచులకు ప్రగతి వెలుగులకు సహకరిస్తా: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 17 :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా.. తనను నమ్మిన సర్పంచులకు నిరంతరం అండగా ఉంటా.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

కొందుర్గు మండలం లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ మంచాల అనూష దామోదర్, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ లతోపాటు 8 మంది వార్డు సభ్యులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీలో చేర్చుకున్నారు. దీనిపై సర్పంచ్, వార్డు సభ్యులు స్పందిస్తూ గ్రామాభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడం అధికార పార్టీ చేతుల్లోనే ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని వివరించారు. ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం గ్రామాలకు విస్తరింప చేసిందని గుర్తు చేశారు. లక్ష్మీదేవి పల్లి అభివృద్ధికి అంకితభావంతో ప్రయత్నిస్తానని వారికి హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి. సునీత, కే. స్వప్న, పి శివకుమార్, పి బాలరాజ్, అనూష, శంకర్, వెంకటయ్య పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. గ్రామ పెద్దలు సత్యం, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ రాజేష్, ఊశయ్య, శ్రీనివాస్ గౌడ్, యాదయ్య గౌడ్, రవీందర్, నర్సింలు, మల్లయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, పెంటయ్య, నరసింహులు, వెంకటయ్య, వినోద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే పీఏ

**జయభేరి, సిద్దిపేట :**

తన స్వగ్రామం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో ఉప్పల్ MLA బండారి లక్ష్మారెడ్డి వ్యక్తిగత సహాయకుడు ఆలేటీ రమేష్ తన ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సమస్యలు పాలనకి పునాది. వాటిని పరిష్కరించే నాయకుడే నిజమైన విజేత. ఓటుతోనే ఆ మార్పు సాధ్యం. "గ్రామ పంచాయతీ ఎన్నికలు కేవలం పదవుల కోసం కాదు, అది మన గ్రామం భవిష్యత్తు కోసం. సమస్యలకి తాళం పడే నాయకుడికి మన ఓటు వేయాలి అని ఆయన అన్నారు.

## జాతీయ స్థాయి యోగపోటీలకు యశస్విని




**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నా బి యశశ్వణి జాతీయ స్థాయి యోగ పోటీలకు స్థానం సంపాందించింది. ఆగస్టులో అనకాపల్లిలో జరిగిన యోగసన స్పోర్ట్స్ ఆధారటి వాళ్ళు నిర్వహించిన జిల్లా యోగ పోటీలలో బంగార పతకం సాధించి రాష్ట్ర స్థాయిలో యోగా పోటీలలో ఎంపిక అయ్యింది. అనంతపురంలో యోగషణ స్పోర్ట్స్ అఫ్ ఆధారటి ఆంధ్రప్రదేశ్ వారు డిసెంబర్ 12 నుండి డిసెంబర్ 14వరకు నిర్వహించిన వ్యక్తిగత విభాగం పోటీలలో బంగార పతకం సాధించింది. డిసెంబర్ 29 నుండి జనవరి 2 వరకు మహారాష్ట్రలో జరగబోయే జాతీయ పోటీలకు ఎంపిక అవ్వడం చాలా సంతోషకరం అని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పి వెంకటసురేష్, పిటి మాస్టర్ బి శ్రీలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ స్థాయిలో విద్యార్థి పైకి వెళ్ళడానికి సహాకారం అందించిన ఎన్టీపీసీ కంపెనీ యాజమాన్యం, విద్యార్థులు, గ్రామ ప్రజలు సహాకారం అందించారు అని తెలియజేసారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

- నూతన సర్పంచులను అభినందించిన పారిశ్రామికవేత జీవన్ రెడ్డి




**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 17 :**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎంఎస్ఎన్ పారిశ్రామికవేత్త జీవన్ రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్ లోని పారిశ్రామికవేత జీవన్ రెడ్డి నివాసంలో స్థానిక నూతన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. దాంతో జీవన్ రెడ్డి ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, వెల్జర్ల సర్పంచ్ బాబు నాయక్, దేవుని బండ తండా (గంట్ల వెల్లి) సర్పంచ్ ఎం శీను నాయక్, కడియాల కుంట తండా కు చెందిన సీనియర్ నాయకులు మల్లేష్ నాయక్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా ఎన్నికైన యువకులు అభివృద్ధిలో బంగారు బాటలు వేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, దీన్ని ఆసరాగా చేసుకొని అభివృద్ధికి బంగారు బాటలు వేయాలని సూచించారు. మా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నూతన సర్పంచులకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు మున్ముందు మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని పారిశ్రామికవేత్త జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.

## గుండ్లపోచంపల్లిలో రెండు వార్డులు ఏర్పాటు చేయాలి




**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేసి మున్సిపల్ మొత్తాన్ని ఒకే వార్డుగా (299) ప్రభుత్వం ఏర్పాటు చేయడం సరికాదని, రెండు వార్డులు ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి అభ్యతరం వ్యక్తం చేశారు. బుధవారం గుండ్లపోచంపల్లి కార్యాలయంలో తన అభ్యతరాలను వ్యక్త పరుస్తూ ఫిర్యాదు చేశారు. గుండ్లపోచంపల్లిలో రెండు వార్డులు ఏర్పాటు చేయాలని, ఔటర్ రింగురోడ్డు బయట మేడ్చల్ సమీపంలో ఉన్న గౌడవెల్లి, కండ్లకోయ గ్రామాలను మేడ్చల్ వార్డులో, మునీరాబాద్ గ్రామాన్ని కిష్టాపూర్ వార్డులో కలపాలని కోరారు. వార్డు హద్దుల విషయంలో పలు అభ్యంతరాలు తెలిపారు. గుండ్లపోచంపల్లి వార్డును పునర్విభజన చేసి రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయాలని కోరారు.

## పరవాడలో ధనుర్మాస మేలుకొలుపు




**జయభేరి, పరవాడ:**

ధనుర్మాసం సందర్భంగా దేవాలయ కేంద్రంగా మేలుకొలుపులు సమరసత సేవా ఫౌండేషన్ పరవాడ మండలం వారి ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేలుకొలుపు కార్యక్రమం గ్రామ గ్రామాన చేయడం వల్ల భక్తుల్లో సనాతన ధర్మం పట్ల విశ్వాసం, తెల్లవారే లేవడం వలన భగవంతుడు నామస్మరణం చేయడం వలన భక్తుల్లో భక్తి భగవంతుడు పట్ల విశ్వాసం పెరుగుతుందని సనాతన ధర్మం పట్ల విశ్వాసం ఏర్పడి, ప్రజలలో నిద్రపోతున్న హిందూ ధర్మం పట్ల చైతన్యం మేలుకొల్పడానికి మేలుకొలుపు దోహదపడుతుందని ఈ మేలుకొలుపు. ధనుర్మాసంలో నెల రోజులు గోదాదేవి ప్రవచనాలు వినడం వలన పెళ్లి కాని అమ్మాయిలకి పెళ్లి అవుతుందని సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లాలం రామారావు, పయిల పోతున్నాయిడు, సిద్దనాతి దేముడు. ద్వారపూడి శ్రీనివాసరావు. నక్క బ్రహ్మాజీ. నక్క శ్రీనివాసరావు. పైల రాధాకృష్ణ. సింగరాజు. విశ్వేశ్వరరావు మాతృమూర్తులు, చుక్క లక్ష్మి. సిద్ధాంతి బద్రావతి. కంకటాల సత్యవతి. పోతల చిట్టమ్మ. పైన లీల గ్రామ పెద్దలు, ధార్మిక కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భజన గురువులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని భోజనంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రమాదం

- షాద్ నగర్ గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో పురుగుల అన్నం కలకలం
- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు తప్పవు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 17 :**

షాద్ నగర్‌లోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో బుధవారం రాత్రి డిన్నర్ సమయంలో విద్యార్థులకు అందించిన అన్నంలో పురుగులు కనిపించడంతో తీవ్ర భయాందోళన నెలకొంది. భోజనం చేస్తున్న సమయంలోనే ఈ విషయం గమనించిన విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ కు, విద్యార్థి సంఘాలకు సమాచారం అందించారు. ఈ ఘటనపై స్పందించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ; ప్రభుత్వ గిరిజన కళాశాలలు, వసతి గృహాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విషపూరితమైన, నాణ్యతలేని భోజనాలతో గిరిజన విద్యార్థుల జీవితాలను అనారోగ్యాల బాట పట్టిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అధికార యంత్రాంగం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, ఆచరణలో మాత్రం అవి ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే విద్యార్థుల భద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కలిసిన నూతన పాలకవర్గం



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 17 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జేతురం తండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, పాలకవర్గం వార్డు సభ్యులు భూక్య శ్రీనివాస్ నాయక్, నునావత్ మంజుల రవి నాయక్, భూక్య నరేందర్ నాయక్, భూక్య బద్రి, బనోత్ విజయ ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వం కలిసి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ యొక్క గ్రామ అభివృద్ధికి నా యొక్క పూర్తి సహకారం ఉంటుందని, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ నూనావత్ బాలు నాయక్, మహేందర్ నాయక్, భాస్కర్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా పేర్వాల రజిత జంగారెడ్డి ఘన విజయం



**జయభేరి, డిండి :**

డిండి మండలం వావిల్ కోల్ లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం వావిల్ కోల్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పేర్వాల రజిత జంగారెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. వారు మాట్లాడుతూ.. జిల్లాలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాననే నా సంకల్పంతో వావిల్ కోల్, వడ్డెర గూడెం, రుద్రాయగూడెం గ్రామ ప్రజలు నా మీద నమ్మకంతో అభివృద్ధికి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఓర్సు ముత్యాలు, ఓర్సు అంజయ్య (మాజీ ఎంపీటీసి) రామ్ రెడ్డి, రామ్మోహన్ రావు, సోకయ్య దశరథం, లింగము మల్సాల్ రెడ్డి, వెంకటయ్య. సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దామోదర రెడ్డి, సురేష్, సుధాకర్ రావు, సోకయ్య, మోహన్ రెడ్డి, యాదవ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

